# బెజవాడలో లేటెస్ట్ ఆటోమొబైల్ సెంటర్

- కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌదరికి ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి
- పీఎంకేవీవై కింద శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై వినతిపత్రం అందజేత

( ఆంధ్రప్రభ, విజయవాడ)

ఆటో మొబైల్ రంగంలో అసంఘటిత సెక్టార్స్ లో పని చేస్తున్న లక్ష మంది కి పైగా కార్మికులకి మారిన సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యం పెంచుకునే విధంగా లెటెస్ట్ ఆటోమొబైల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయించి ఆర్గనైజడ్ సెక్టార్స్ తో శిక్షణ ఇప్పించాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (స్వతంత్ర బాధ్య) సహాయ మంత్రి జయంత్ చౌధరీ కి వినతి పత్రం అందజేశారు.

ఎంపి కేశినేని శివనాథ్ గురువారం పార్లమెంట్ లో కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌధరీ ను ఆయన కార్యాలయంలో కలిసి విజయవాడ లోని ఆటో మొబైల్ రంగంలో అసంఘటిత సెక్టార్స్ లో పని చేస్తున్న ఆ లక్ష మంది కార్మికుల ప్రయోజనం కోసం లెటెస్ట్



కేంద్ర సహాయ మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్

ఆటోమొబైల్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ఏర్పాటు పై అంశంపై చర్చించారు. ఇందుకు విజయవాడ లో పి.ఎమ్.కె.వి.వై పథకం కింద వున్న ఒక సిల్క్ డెవలప్ మెంట్ సరిపోదని తెలిపారు. , ఆటోమొబైల్ రంగంలో వస్తున్న సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకునే విధంగా ఆటోనగర్ లో మెకానిక్స్, వర్కర్స్ అప్ గ్రేడ్ అయ్యేందుకు దాదాపు లక్షమంది కార్మికులకి లెటెస్ట్ ఆటోమొబైల్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ద్వారా ట్రైనింగ్ ఇప్పించాల్సిన అవసరం వుందని అభిప్రాయపడ్డారు. ఈ సెంటర్స్ ఏర్పాటు చేస్తే ఆ లక్ష మంది కార్మికులకు ఉపయోగకరంగా వుండటమే కాకుండా, ఈ రంగం వైపు యువత ఉపాధి అవకాశాలు ఎంచుకోవటానికి అవకాశం వుంటు ందన్నారు. కియా మోటార్స్, అశోక్ లేలాండ్ వంటి ప్రముఖ భారీ వాహన కంపెనీలు విజయవాడ ప్రాంతంలో వాటి కార్యకలపాలను విస్తరిస్తున్నాయి. ఇందుకోసం కార్మికులకి మెకానికల్ ఎలక్ట్రిక్రల్ సిస్టమ్స్, ఇా6 వెహికల్ డయాగ్నోసిస్, ఫ్యూయల్ ఇంజెక్షన్ సిస్టమ్స్, పెయింట్, కోటింగ్ టెక్నాలజీ, ఆటో ఎలక్ట్రిక్ర్ వెహికల్ ట్రైనింగ్ (భారీ వాహనాలకు) , లెటెస్ట్ డయాగ్నోస్టిక్ టూల్స్ అంశాలపై శిక్షణ అందించి నైపుణ్యం పెంచేందుకు, లెటెస్ట్ ఆటోమొబైల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ అవసరం వుందని తెలిపారు.ఎంపి కేశినేని శివనాథ్ చేసిన విజ్ఞప్తి కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌధరీను బాగా ఆకట్టు కుంది. తక్షణం సంబంధిత అధికారులకు ఈ అంశం పై నాలుగు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంపి కేశినేని శివనాథ్ కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌధరీ కృతజ్ఞతలు తెలిపారు.

# పైపులైన్ల లీకేజీలో మరమ్మతులు

- కార్పొరేటర్ శర్వాణిమూర్తికి స్థానికుల కృతజ్ఞతలు






పైపులైన్లకు మరమ్మతులు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శర్వాణిమూర్తి

**సత్యనారాయణపురం,డిశంబరు 19 (ఆంధ్రప్రభ) :** స్థానిక 33వ డివిజన్లోని కొమ్ముమ్మవారివీధిలో తాగునీటి పైపులైన్లు లీకయ్యి, మంచి నీరు వృధాగా పోతున్న విషయాన్ని గమనించిన స్థానికులు సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని "ఆంధ్రప్రభ"కు సూచించారు. ఈ సమస్యపై స్పందించి "పైపులైన్ల లీకేజీలు" అనే కథనాన్ని గురువారం ప్రచురించగా, దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు పైపులైన్ల లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టాలని క్రిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. పైపేలైన్ల లీకేజీ సమస్య స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు శర్వాణి మూర్తి దృష్టికి రాగా, సిబ్బందితో దగ్గరుండి పైపులైన్లకు మరమ్మత్తులు చేపట్టారు. పదిరోజులుగా వృధాగా పోత్ను త్రాగునీరు సమస్యను పరిష్కరించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

### భవానీ దీక్షల విరమణకు

# పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు



మాట్లాడుతున్న సీపీ రాజశేఖర్‌బాబు

(విజయవాడ,ఆంధ్ర ప్రభ)

ఎన్.టి.ఆర్.జిల్లా నగరంలో ఇంద్రకీలాద్రిపైన వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో 5 రోజుల పాటు భవానీ దీక్షల మాల విరమణ కార్యక్రమము జరుగుతున్నది. భవానీ దీక్షామాల విరమణలను పురస్కరించుకుని నగరం నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భవానీ భక్తులు విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో భవానీలు, భక్తులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరియు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఆస్కారం లేకుండా ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగింది.

భవానీ దీక్షా విరమణను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ అధికారులకు బుధవారం గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో భవానీ భక్తుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు శాఖాపరంగా పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి తగు సూచనలు సలహాలను అందించడం జరిగింది.

నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, బందోబస్తుకు విచ్చేసిన అధికారులకు దిశానిర్ధేశం చేశారు. సుదూర ప్రాంతాల నుండి దీక్షపూని భక్తితో వచ్చే భవానీల పట్ల మర్యాదగా నడుచుకుని వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, విధులు నిర్వహించి వారికి సహకరించాలని తెలియజేశారు. సెక్టార్ అధికారులు వారి సెక్టార్ లో నియమించబడిన సిబ్బంది అందరూ సమర్ధవంతంగా విధులు నిర్వహించే విధంగా అప్రమత్తం చేయాలనీ, సెక్టార్ పరిదిలో రద్దీని ఎప్పటికప్పుడు గమనించుకుంటూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ అధికారులకు సమాచారం అందించాలని, బందొబస్తే నిర్వహించు సమయంలో ఏదైనా సమస్య వస్తే వెంటనే కమాండ్ కంట్రోల్ కు చెప్పాలని తెలియజేసారు.

# సేవా, సహాయ కార్యక్రమాల్లో ముందుంటాం
## గద్దె క్రాంతికుమార్

**విజయవాడ, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ):** తూర్పు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు సేవ, సహాయ కార్యక్రమాలు చేయడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతికుమార్ చెప్పారు. గురువారం అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన వారికి ఆర్థిక సహాయం చేసే కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతికుమార్ హాజరై వారికి 55 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఏపీఐఐసీ కాలనీలో ఇటీవల మంటలలో చనిపోయిన దాడి భార్గవి కుటుంబమునకు పది వేల రూపాయలు, ఏపీఐఐసీ కాలనీకి చెందిన షేక్ షకీనా కుటుంబ సభ్యులకు వైద్య చికిత్సల నిమిత్తం రూ.10 వేలు, 20వ డివిజన్‌కు చెందిన ప్రసాద్‌కు రూ.10 వేలు, 18వ డివిజన్‌కు చెందిన రహేల్ బాబుకు రూ.5వేలు, 15వ డివిజన్‌కు చెందిన మెరుగు ప్రసాద్‌కు రూ.5వేలు, 18వ డివిజన్‌కు చెందిన అజయ్ బాబుకు రూ.5 వేలు, 14 వ డివిజన్ కు చెందిన షేక్ మక్బుల్ హుస్సేన్‌కు రన్నింగ్ పోటీలలో పాల్గొనేందుకు రూ.10 వేలను (మొత్తం రూ.55 వే)ను గద్దె క్రాంతికుమార్ స్వయంగా వారికి అందచేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, తాడి బాబూరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, బండి కోమలి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి
### ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి

**విజయవాడ, డిసెంబర్ 19 ఆంధ్రప్రభ):** ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి చెల్లించాల్సిన బకాయిల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల మీద దృష్టి సారిస్తుంది అన్న ఆశాభవాన్ని వ్యక్తం చేస్తున్నామని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కెవీ. శివారెడ్డి అన్నారు. ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం ఏపీ ఎన్జీవో హోమ్ నందు జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు కెవీ శివారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు ఉద్యోగులకు రావలిసిన పెండింగు బకాయిలైన ఆరు విడతల కరువు భత్యం, పీఆర్సీ ఎరియర్స్ ను చెల్లించాలని ఎన్నిసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితంలేదన్నారు. కనీసం ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన కూడా చేయని పరిస్థితులు ఉండేదికాదన్నారు. అటువంటి పరిస్థితుల నుండి ఉద్యోగుల ఆకాంక్ష మేరకు నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల స్నేహపూర్వక వాతావరణం ప్రదర్శిస్తుందన్నారు. సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట కోశాధికారి రంగారావు.జిల్లా కార్యదర్శి డి. సత్యానారాయణ రెడ్డి, సహాధ్యక్షులు పి. రమేష్, కోశాధికారి బి. సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎం. రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాల్గో రోజుకు చేరిన శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ

**సత్యనారాయణపురం , డిశంబరు 19 (ఆంధ్రప్రభ) :** స్థానిక ముత్యాలంపాడులోని షిరిడి సాయిబాబా మందిరం నందు నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో నాలుగవ రోజుకు చేరాయని పారాయణ మండలి ఫౌండర్, కన్వీనర్ మందలపర్తి సత్యశ్రీహరి తెలిపారు. పరమహంస పరివ్రాజకులు, సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపులు, శ్రీ త్రిదండి చినశ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి మంగళ శాసనములతో ప్రతియేటా ధనుర్మాస మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో చేస్తున్నట్లు చెప్పారు. వేకువజామున 5 గంటల నుండి 6 గంటల వరకు పారాయణ సంపుటీకరణ జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందచేస్తున్నట్లు పారాయణ మండలి సభ్యులు కొప్పరపు మారుతి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం బాబా మందిరంలో సిద్ధార్థ సిద్ధి సంకల్ప అను శ్లోకం సంపుటీకరణంతో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ భక్తి శ్రద్ధలతో జరుగుతుందని చెప్పారు.

**CHANGE OF SURNAME**

I, **GARIKPATI YATHIN SATYA** (Old name) S/o Garikapati Venkata Naga Bhushanam, D.No. 2-238, Velagaleru, Krishna District, Andhra Pradesh, 521229. I have changed my surname as GARIKAPATI YATHIN SATYA (New name). Hereafter my name is known as **GARIKAPATI YATHIN SATYA** (New name).

**డాక్యుమెంట్ పోయినది**

నున్న, టీచర్స్ కాలనీ, డోర్ నెం. 9-270/35 గల షెడ్యూల్ ఆస్తికి సంబంధించిన దస్తావేజు నెం. 9951/1981 గల ఒరిజినల్ దస్తావేజు విక్రయ నిమిత్తం విజయవాడ తీసుకురాగా బస్‌స్టాండ్ పరిధిలో పోయినది. దొరికిన వారు నా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.
సంప్రదించవలసిన నెం. 9849304162

**CHANGE OF NAME**

I, **KAPU VENKATA SAI LIKHITHA** (old Name) D/O Kapu SrinivasaRao, D.No. UD/LD-233, B-Colony, VTC-Kondapalli, Krishna district, Andhra Pradesh, 521228. I have changed my name as KAPU VENKATA SAI LIKITHA (New Name). Hereafter my name is known as **KAPU VENKATA SAI LIKITHA** (New Name).

**CHANGE OF NAME**

I, **ALLA SANKAR REDDY** (OLD Name) Resident of 1-101, VEERLAPALEM, RAMACHANDRAPURAM, MANGALA GIRI, GUNTUR DISTRICT, ANDHRA PRADESH-522305, India. Hence I have changed my name to ALLA SANKARA REDDY, S/O ALLA SUBBA REDDY. Here after my name is known as **ALLA SANKARA REDDY** (New Name).

**CHANGE OF NAME**

I, **MOHAMMAD FAZLUR RAHIMAN** (Old name), S/o Mohammad Ayub, D.no. 74-3/1-1/1, Pandari puram, Patamata, Vijayawada – 520007. I have changed my name as **MOHAMMAD FAZULUR REHMAN** (New name). Hereafter my name is known as **MOHAMMAD FAZULUR REHMAN** (New name).

# కంచికచర్ల పోలీసుస్టేషన్‌లో
# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కంచికచర్ల, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ):** కంచికచర్ల పోలీస్ స్టేషన్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. నందిగామ డివిజన్ ఏసిపి తిలక్ మాట్లాడుతూ భూలోకమునకు ఏసుక్రీస్తు పుట్టుక, మానవాళి కలిగే ఆనందం గూర్చి, యేసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు వివరించారు. అనంతరం ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు కు, కానిస్టేబుల్ లకు క్రైస్తవ సోదరులకుపచారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ సి ఎం చర్చి ఫాదర్ పేరం దత్తు కార్యక్రమములో పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30.12.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512714 | గరిమెళ్ల వి.అఖిల్ | తండ్రి వెంకట | 1-81, జూపూడి, కైలేషపురం, జూపూడి, క్రిష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521456 | 19-08-2024 | 134103.20 |

**వేలం తేది : 30.12.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్